క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నారాయణపేట/మరికల్: నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం మధ్యాహ్నం 2గంటలకు ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ. సలీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

- మరికల్ సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్‌లో సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు సూర్యమోహన్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు.

సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యే రాక

దామరగిద్ద: మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు అఖిల భారత యాదవ సంఘం సభ్యులు నారాయణ తెలిపారు. మండల యాదవ సోదరులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి విద్యార్థులకు పోటీలు

నారాయణపేట: బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు బాలకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నుంచి 13తేదీ వరకు పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు బాలకేంద్రం సూపరింటెండెంట్ మాహిపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గెలుపొందిన వారికి ఈ నెల 14న బహుతులు అందజేయనున్నట్లు తెలిపారు

ప్రమాదకరంగా మలుపు



మాగనూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి వెళ్లే పలుచోట్ల మలుపు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో రోడ్లపై ప్రయాణికులు వెళ్లేందుకు జంకుతున్నారు. ఈ మార్గంలో గతంలో అనేక ప్రమాదలు సంభవించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. అధికారులు స్పందించి మలుపు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేయాలి

కొత్తపల్లి: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి వాగుపై గత రెండు సంవత్సరాల క్రితం రూ. 6.39కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. ఏళ్లు గడుస్తున్నా నేటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా దృష్టి సారించి నిర్మాణం పనులు పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా



మరికల్: మండలంలోని ఎలిగండ్ల శివారులో ఉన్న మన్నెవాగు నుంచి నెలరోజులుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి, పగలు తేడా తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకకు రూ. 4వేల నుంచి 6వేల మధ్యన ఇళ్ల నిర్మాణదారులకు విక్రయిస్తున్నారు. పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించి ఆయా అక్రమంగా రవాణ ఇసుక రవాణను నిలిపివేసి ఆన్‌లైన్ ఇసుకకు అనుమతులు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాల అదనపు గదులు నిర్మించరూ?



మాగనూర్: మండలంలో పలు పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన అదనపు గదుల నిర్మాణం ముందుకు సాగడం లేదు. మండల పరిధిలోని మందిపల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పిల్లర్ల స్థాయిలోనే వదిలేయడంతో విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పాఠశాల సమయంలో ఆడుకునేందుకు బయటకు వచ్చే విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గదుల నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నారు.



పాథర్చేడ్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు



మద్దూరులో సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సుదర్శన్

సర్వేలో తప్పులు ఉండొద్దు

మక్తల్: కుల గణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా కొనసాగించాలని జిల్లా అధికారి జాన్సు ధాకర్ ఎన్యుమరేటర్లకు సూచించారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆయన ప్రత్యేక అధికారి మిథిన్ చక్రవర్తి, ఎంపీడీఓ రమేష్‌తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

ప్రతి అంశాన్ని పూర్తి చేయాలి..

నర్వ: మండలంలోని సర్వేలోని ప్రత్యేక ఫార్మట్‌లోని ప్రతి అంశాన్ని సేకరించి వివరాలు పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎంపీఓ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, తదితరులున్నారు.

కృష్ణా: మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న కులగణను ఆదివారం ఎంపీడీఓ జానయ్య పర్యవేక్షించారు. ఈ మేరకు.. ఆయన ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు.

మద్దూరు: మండలంలోని ఆదివారం ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగింది. ఈ మేరకు.. 138మంది ఎన్యూమరేటర్లు 977 కుటుంబాలలో సర్వే నిర్వహించినట్లు ఎంపీడీఓ నర్సింహారెడ్డి తెలిపారు. మండల ప్రత్యేకాధికారి సుదర్శన్ ఆయా గ్రామాల్లో సర్వేను పరిశీలించారు.



మక్తల్ మండలం లింగంపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అధికారి జాన్ సుధాకర్

మాగనూర్: మండలంలోని నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీఓ రహమతుద్దీన్‌తో కలిసి పరిశీలించారు.

ఊట్కూరు: మండలంలో కొనసాగుతున్న సమగ్ర సర్వేను ఆదివారం తహసీల్దార్ రవి, ఎంపీడీఓ ధనుంజయగౌడ్ పరిశీలించారు. ఈ మేరకు.. మండలంలో నేటికి 1600 ఇళ్లను సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్, శ్రావణ్‌కుమార్, హెచ్‌ఎం గురునాథ్ పాల్గొన్నారు.



కృష్ణాలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జానయ్య

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నందు నామాజీ

నారాయణపేట: అనారోగ్యంతో చికిత్స పొందిన వ్యక్తికి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 48వేల చెక్కును మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఊట్కూర్ మండలం పెద్ద జట్రం గ్రామానికి చెందిన ఎం. వెంకట్ రాములు అనారోగ్యంతో చికిత్స పొందారు. అందుకుగాను సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కు అందజేసినట్లు నామాజీ తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము, కిరణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మాగనూర్: మండల కేంద్రంలోని ఎన్‌హెచ్–167పై శనివారం అర్ధరాత్రి సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలిలా.. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యులుగా పనిచేస్తున్న చంద్రారెడ్డి, అతడి భార్య నయనగుప్తా సూర్యాపేట నుంచి తమకారులో రాయచూర్‌కు వెళ్తున్నారు. మాగనూర్‌లోని రోడ్డు పక్కన ట్రాక్టర్ నిలిచి ఉండటంతో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హెయిర్ బెలున్స్ ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పింది. తీవ్ర గాయాలు కాగా, స్థానికులు గమనించి వారిని అంబులెన్స్‌లో రాయచూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఇదేక్రమంలో వరుసగా ఆగి ఉన్న ట్రాక్టర్లను కారు ఢీకొట్టడంతో అటుగా వెళ్తున్నరాము అనే బాటసారి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. రోడ్డుపై అడ్డుగా వాహనాలు నిలుపుతున్న స్థానిక పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ప్రమాదానికి గురైన కారు

నాణ్యమైన విద్య అందించాలి..



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

మక్తల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా ఐప్వూ మాజీ అధ్యక్షుడు కిరణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు భగవంతు, జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య, అజయ్, శేఖర్, రమేష్, ఆనంద్, పుష్పలత, రాధిక, స్వాతి, చెన్నప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

నారాయణపేట: మండలంలోని అంబేడ్కర్ జాతర జిల్లా కమిటీ అధ్యక్షులు, కౌన్సిలర్ మహేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం మహేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్, బాబు, నవీన్, చంటి, హన్మంతు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న సభ్యులు

క్రికెట్ టోర్నీలో విజేతగా నిలిచిన వత్తుగుండ్ల



ట్రోఫీతో విజేతలు

దామరగిద్ద: మండలంలోని బాపన్‌పల్లిలో నిర్వహించిర మండలస్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో విజేతలుగా వత్తుగుండ్ల టీం విజయం సాధించింది. వారం రోజులుగా కొనసాగిన పోటీల్లో వివిధ గ్రామాల క్రీడా బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో వత్తుగుండ్ల వర్సెస్ బాపన్‌పల్లి టీంలు తలపడగా వత్తుగుండ్ల టీం విన్నర్‌గా నిలిచింది. కాగా విజేతలకు అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఎస్ఐ రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్రీడా బృందాల సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అభినందన



మద్దూరు: కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీమప్పకు ఆదివారం మండలంలోని చర్చిలో మతపెద్దలు సన్మానించారు. మార్కెట్ కమిటీ ద్వారా పేదలకు ఉపాధి కల్పించేవిధంగా కృషి చేయాలని మతపెద్దలు సూచించారు. కార్యక్రమంలో పాస్టర్ కిష్టఫర్, చంద్రప్ప, కిష్టప్ప, ప్రభుదాస్, రాములు, ఏసు, రాజు, జక్కప్ప, వెంకటేష్, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆయా పోస్టులను భర్తీ చేయాలి

మరికల్: మండలంలోని బుడ్యగానితండా అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీ అయిన ఆయా పోస్టును భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రాములు నాయక్, జయరామ్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

అంజప్ప నియామకంపై హర్షం

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర శ్రీరామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ ఈస్ట్ జోన్ కోకనీ్వనర్‌గా అంజప్ప నియామకంపై మద్దెల్‌బీడ్ శ్రీరామకృష్ణ సేవాసమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మద్దెల్‌బీడ్ గ్రామ రామకృష్ణ సేవాసమితి కార్యదర్శిగా పనిచేస్తున్న అంజప్పను రాష్ట్ర ఈస్ట్ జోనల్ కోకన్వీనర్‌గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో సభ్యులు నర్సింహంలు, వెంకట్రాములు, జె.గోపాల్, కుర్వ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

కోస్గిరూరల్: అండర్17 విభాగంలో జిల్లా స్థాయిలో చేపట్టిన రగ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ నర్సింహులు తెలిపారు. ఈనెల 6న ఉమ్మడి జిల్లాస్థాయిలో నిర్వహించిన రగ్బీపోటీల్లో రమాదేవి, సంధ్యారాణి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 11న మేడ్చల్ జిల్లా కేఎల్ఆర్ గ్రౌండ్‌లో జరిగే పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ఉపాధ్యాయబృందం వారిని అభినందించారు.

ఆధ్యాత్మికత వైపు నడవాలి

ఆత్మకూర్: త్రైతసిద్ధాంత ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో ఆత్మకూర్‌లో ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా కార్తీకమాసం, పౌర్ణమిని పురస్కరించుకుని ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల సందేశాలను, భగవద్గీత శ్లోకాలను ఉచ్చరించారు. అలాగే త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో పెబ్బేరు, కొత్తకోట, మదిగట్ల ప్రభోదసేవాసమితి నిర్వాహకులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేంద్ర, రవి, భక్తులు పాల్గొన్నారు.

ఓటు నమోదు తప్పనిసరి

మాగనూర్: మండలంలోని ఓటు నమోదు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలలో కొత్తగా ఓటు పొందేందుకు అభ్యర్థులు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నేరడగంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాన్ని ఆర్ఐ శ్రీశైలం ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు.. ఫారం–6,7,8 ఓటుకోసం కొత్తగా నమోదు, తప్పుగా ఉన్న పేర్లను సరిచేసుకోవడం, ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను గుర్తించుకోవడం వంటి వివిధ అంశాలకు సంబంధించి తీసుకున్న ఫారంలో నమోదుచేసి అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, బీఎల్ఓలు సురేష్, యాదయ్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఓటు నమోదును తనిఖీ చేస్తున్న ఆర్ఐ శ్రీశైలం

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

నర్వ: బీజేపీ సభ్యత్వ నమోదులో గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీజేపీ నాయకులు బి.కొండయ్య, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్లంపల్లిలో సభ్యత్వ నమోదులో వారు పాల్గొని మాట్లాడారు.. దేశంలో ప్రధాని మోదీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై అన్నివర్గాల ప్రజలు సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. నాయకులు సోమశేఖర్‌గౌడ్, కుర్వ సత్యం, రవికుమార్‌రెడ్డి, నర్సింహా, కృష్ణయ్య, సంజీవ్‌కుమార్, జనార్ధన్, యాదిరెడ్డి, విజయ్‌రామ్ పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

వైభవంగా కృతజ్ఞతార్పణల పండగ

నారాయణపేట: మండలంలోని సింగారంలో ఆదివారం క్రైస్తవులు కృతజ్ఞతార్పణల పండుగను వైభవంగా నిర్వహించారు. స్థానిక ఇమాన్యుయేల్ చర్చిలో ఆదివారం పాస్టర్ నగేష్ ఆధ్వర్యంలో బైబిల్ పఠనం, కృతజ్ఞత ప్రార్థనలు చేశారు. ఈ మేరకు.. మహిళలు, చిన్నారులు యేసు ప్రభువును స్మరిస్తూ పాటలు పాడుతూ గీతాలాపన చేశారు. రెవ పాస్టర్ జయకర్ ముఖ్య సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



భక్తిపాటలు పాడుతున్న మహిళలు

అమర్‌కుమార్ దీక్షిత్‌కు సన్మానం

కృష్ణా: మండలానికి చెందిన గడినాడ కన్నడ సంఘం నాయకులు అమర్‌కుమార్ దీక్షిత్‌కు ఆదివారం రాయచూర్ జిల్లా నృపతుంగా బిరుదును బహుకరించి, ఆయనను సన్మానించారు. ఈ మేరకు.. అవార్డు నిర్వాహకులు మాట్లాడుతూ.. గతకొన్ని సంవత్సరాలుగా గడినాడ ప్రాంతంలోని కన్నడిగుల హక్కులకోసం అవిశ్రాంత పోరాటం చేశారని, అదేవిధంగా పాఠశాలల అభివృద్ధితో పాటు ఇతర సామాజిక, ఆధ్యాత్మిక అంశాలపై విస్తృత ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి రాయచూర్ జిల్లా నృపతుంగ బిరుదును బహుకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమర్‌కుమార్‌దీక్షిత్ మాట్లాడుతూ.. తాను చేసిన సంఘ సేవలను గుర్తించినందుకు నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నిజాముద్దీన్, రాంలింగప్ప, సోమనాథ్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న నిర్వాహకులు

రహదారి మరమ్మతుకు రైతుల చేయూత



రహదారిని మరమ్మతు చేస్తున్న జేసీబీ

అమరచింత: గుంతలమయంగా మారిన రహదారికి మరమ్మతు చేసేందుకు అధికారులు చొరువ తీసుకోవడం లేదని కిష్టంపల్లి, ఈర్లదిన్నె, మిట్టనందిమళ్ల గ్రామాలకు చెందిన రైతులు సొంతంగా ఖర్చులు భరిస్తూ రహదారి మరమ్మతు పనులు ఆదివారం ప్రారంభించారు. మండలంలోని కిష్టంపల్లి నుంచి మిట్టనందిమళ్ల వరకు ఉన్న బీటీ రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో వరిధాన్యాన్ని మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు పడుతున్నామని రైతులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నారు. గత ప్రభుత్వంలోనే బీటీ రహదారి బాగుపడుతుందని ఆశ పడిన వారికి నిరాశే మిగిలింది. ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ వాకిటి శ్రీహరికి సైతం రహదారి మరమ్మతుకు సహకరించాలని కోరినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం వరి, చెరుకు కోతలు మొదలవ్వడంతో పంటలను తరలించేందుకు రైతులే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి జేసీబీ సహాయంతో గుంతలు పూడ్చారు. కార్యక్రమంలో రైతులు మల్లారెడ్డి, వెంకట్రాములు, నరేందర్, తిరుపతి, రాజు, ఆనంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

ఆత్మకూర్: శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి సంపూర్ణంగా సహకరించాలని మాజీ ఎంపీపీ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, గాడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక అయ్యప్పకాలనీలో రూ. 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణానికి ఇది వరకే రూ.2 కోట్లు ఖర్చు అయ్యిందని, ఇంకా రూ.కోటి నిధులను విరాళాల రూపంలో అందిస్తే నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. ఈ నెల చివరి నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, డిసెంబర్ రెండో వారంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆలయంలో దీక్షాపరులకు ప్రతినిత్యం భిక్ష అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే విరాళాలు ఇవ్వాల్సిన భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులకు నేరుగా లేదా ఫోన్‌పే 94411 61898 నంబర్‌కు డబ్బు పంపించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు జిన్నారం శ్రీను, కూరగాయల రఘు, దివాకర్, భరత్, కొత్తబోయ శేఖర్ తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఏఐటీయూసీ 105వ వార్షోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించారు. కార్మిక చట్టాలు దోపిడి వర్గాలకు చుట్టాలుగా మారి నీరుగారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాల్సి ఉండగా.. అమలు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, ఈఎస్ఐ కార్డులు, ఆరోగ్యబీమా కల్పించాలని, భద్రత సామగ్రిని అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తార్, బాలకృష్ణ, అరుణ్, బాలకిష్టమ్మ, పార్వతమ్మ, చెన్నమ్మ, బాల్‌రాజు, శ్రీకాంత్, మైనోద్దీన్ తదితరులు ఉన్నారు.